తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
10 జూన్ 2026
పేజీలు : 8
Follow :

# ఇస్రో సందర్శనకు ఖని విద్యార్థి రిశ్విక్

**○ ఇస్రో చైర్మన్ ను కలిసే అవకాశం.. ○ 12న నేషనల్ టాపర్స్ అవార్డ్ సెరెమనీ**



**గోదావరిఖని, జనంసాక్షి :** బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను సందర్శించడానికి, నేషనల్ టాపర్స్ అవార్డ్ సెరెమనీలో పాల్గొనడానికి స్థానిక కృష్ణవేణి స్కూల్ విద్యార్థి రాకం రిశ్విక్ కు ఆహ్వానం అందింది. అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ గత ఫిబ్రవరి 3న ఆన్లైన్ లో నిర్వహించిన ప్రపంచ స్థాయి 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో స్థానిక కృష్ణవేణి స్కూల్ విద్యార్థి రాకం రిశ్విక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి ప్రశంసలందుకున్నాడు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు ఈ కాంటెస్ట్ లో పాల్గొనగా.. 95 శాతం కంటే అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జూమ్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించి జిల్లా స్థాయి ప్రతిభావంతులను ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని తిలక్ నగర్ కు చెందిన రాకం కిరణ్-శ్వేత దంపతుల కుమారుడు, కృష్ణవేణి స్కూల్స్ లో ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న రాకం రిశ్విక్ జిల్లా స్థాయి సెకండ్ టాపర్ గా నిలిచి తన ప్రతిభను చాటాడు. ఇస్కాన్ సంస్థ ప్రతినిధి ప్రేమ్ రాజ్ చైతన్య, రిశ్విక్ కు బహుమతిగా సైకిల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ నెల 12న బెంగళూరులోని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను సందర్శించడానికి, నేషనల్ టాపర్స్ అవార్డ్ సెరెమనీలో పాల్గొనడానికి ఆహ్వానం పంపారు. ఇస్రో చైర్మన్, ఏరో నాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్.సోమనాథ్ ను కలిసే అవకాశంతో పాటు ఆయనతో గ్రూప్ ఫోటో, డమ్మీ రాకెట్ లాంచింగ్ డెమోను తిలకించడానికి తల్లిదండ్రులతో కలిసి రిశ్విక్ బెంగళూరు బయలుదేరి వెళ్ళాడు. కాగా తమ పాఠశాల విద్యార్థి రిశ్విక్ ఇస్రో సందర్శనకు ఎంపిక కావడంపట్ల పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, క్యాంపస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.


# వేగవంతంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలి:కలెక్టర్ చిత్ర మిశ్రా

**చొప్పదండి, గంగాధర తహసీల్దార్ కార్యాలయాల్లో సమీక్ష**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 09 (జనంసాక్షి) :** పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ చొప్పదండి, గంగాధర తహసీల్దార్ కార్యాలయాలను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై తహసీల్దార్లతో కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, సంబంధిత ఫైళ్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సీసీఎల్ఏ మార్గదర్శకాల మేరకు సాదాబైనామా దరఖాస్తులు, రికార్డులు, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, పెండింగ్ కేసులను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అనుకూలమైన, స్నేహపూర్వక వాతావరణంలో సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తుకు నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ డీ సూపరింటెంట్ మోబిన్, చొప్పదండి, గంగాధర తహసీల్దార్లు నవీన్ కుమార్, రజితతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆవు దూడ పై మనుషుల కర్కశత్వం:కత్తితో దాడి





**గాంధారి జూన్ 9 జనంసాక్షి :** అభం శుభం తెలియని ఓ మూగ జీవిని ఇష్టానుసారంగా చాకుతో కాళ్లపై కడుపుపై ఇష్టానుసారంగా కత్తితో ఘాట్లు పెట్టగా ఆ చిన్న మూగజీవైన దూడ బిక్కుబిక్కు మంటూ యజమాని చెంతకు చేరింది. వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని సోమవారం తండా గ్రామానికి చెందిన రైతు విలాస్ కు రెండు ఆవులు రెండు దూడలు ఉన్నాయి అయితే అందులో భాగంగా మేతమేసేందుకు ఒక దూడ బయటకు వెళ్ళగా గుర్తు తెలియని వ్యక్తులు ఇష్టానుసారంగా కాళ్లపై కడుపుపై కాళ్లకు రక్తం వచ్చేలాగా కొట్టడం వల్ల తమ ఇంటి వద్దకి గెంతుకుంటూ రావడం చూసి కుటుంబ సభ్యులు కన్నీరుగా విలపించారు. తమ ఎంతో అల్లరి ముద్దుగా పెంచుకుంటున్న చిన్న లేక దూడపై మనుషులు ఇంత కర్కశంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని మానవత్వం మంట కలిసి పోతుంది ఉదాహరణ... మనుషులపై దాడి చేయడం సహజమే కానీ అభం శుభం తెలియని మూగజీవి పై దాడి చేసిన వారిపై చట్ట చర్యలు తీసుకోవాలని యజమాని విలాస్ మీడియా ముఖంగా కోరాడు.





# సాలిడ్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన ఉండాలి

**సిరిసిల్ల మున్సిపాలిటీ డీఆర్సీలో సాలిడ్ వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూన్ 09 (జనంసాక్షి);** సాలిడ్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 99 రోజుల కార్యాచరణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ డీఆర్సీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) కేంద్రంలో సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు ?2026 అమలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి నూతన సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల ముఖ్యాంశాలను వివరించారు.అనంతరం డీఆర్సీ కేంద్రంలో జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ ప్రక్రియలను అధికారులకు ప్రత్యక్షంగా చూపిస్తూ క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యర్థాల నిర్వహణలో భాగస్వామ్యయ్యే అన్ని శాఖల అధికారులు కంపోస్ట్ షెడ్లను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు అనే నాలుగు విభాగాలుగా వ్యర్థాల వేరు చేయడాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే బల్క్ వ్యర్థాల ఉత్పత్తిదారులను గుర్తించి నిబంధనల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.నూతన సాలిడ్ వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలులో నిర్లక్ష్యం లేదా ఉల్లంఘనలకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ శ్రావణ్, స్వచ్ఛ భారత్ మిషన్ ఐఈసీ కన్సల్టెంట్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల వార్డు అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి 9, 10 తేదీల్లో భారీ డ్రైవ్

**జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్**

**పెద్దపల్లి,జూన్ 09(జనంసాక్షి)** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్) ఆధ్వర్యంలో కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 9, 10 తేదీలలో భారీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కతార్‌లోని ప్రతిష్టాత్మక ఆసుపత్రిలో హోమ్‌కేర్ నర్సుల నియామకం కోసం ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బి.ఎస్సీ (బి ఎస్సీ) లేదా జి.ఎన్.ఎమ్ నర్సింగ్ పూర్తి చేసి, కనీసం రెండు సంవత్సరాల నర్సింగ్ అనుభవం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎంపికైన వారు రోజుకు 12 గంటలు, వారానికి 6 రోజులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఎంపికైన వారికి నెలకు 5,000 ఖతార్ రియాల్స్ (సుమారు రూ 1,14,000) వేతనంతో పాటు ఉచిత నివాసం, వైద్యం, రవాణా, వీసా, విమాన ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. 2025 అక్టోబర్ 12న హైదరాబాద్‌లో నమోదు చేసుకున్న నర్సుల కు ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు, ఆసక్తి గల అభ్యర్థులు 9440052081 / 9440051763 / 9440052592 / 9440049645 నంబర్లలో సంప్రదించాలని, తమ సి.వి. లను టామ్ కామ్ గ్లోబల్‌ఏజిమెయిల్.కం కు పంపవలసిందిగా జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### బీఆర్ఎస్వీ నేత కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల టౌన్ జూన్ 9 (జనం సాక్షి):** ఎన్నికల సమయంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విమర్శించారు. మంగళవారం సిరిసిల్ల లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉపశమనం కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వారి సమస్యలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు.ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేసి విద్యా సంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులభవిష్యత్తుతో చెలగాటమాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకుని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.విద్యార్థులకు న్యాయం చేయాలని, ఫీజుల దోపిడీని అరికట్టాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట శ్రీనివాస్, సాదుల శేఖర్, బైకని వేణుగోపాల్ యాదవ్, బల్యాల ప్రవీణ్, ఎస్.కె జుమీర్, అనుమల్ల శివగౌడ, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**రుద్రంగి జూన్ 9 (జనం సాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రనికి చెందిన అవునూరి వరుణ్ అనే యువకుడు మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడు డిగ్రీ చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## రుద్రంగి లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్,ఆయా పోస్టుల నియామకము కొరకు దరఖాస్తుల వెల్లువ

**రుద్రంగి జూన్ 9 (జనం సాక్షి)**
సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి రుద్రంగి మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలలో ఏర్పాటు చేయబడిన ప్రీ-ప్రైమరీ విభాగాలకు ఇన్‌స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని మండల విద్యాధికారి నల్లపురి రామకృష్ణ తెలిపారు.ఎం.పి.పి.ఎస్. రుద్రంగి పాఠశాలలో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు మొత్తం 47 దరఖాస్తులు, ఆయా పోస్టుకు 3 దరఖాస్తులు అందినట్లు తెలిపారు.అదేవిధంగా ఎం.పి.పి.ఎస్. మానాల పాఠశాలలో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు 13 దరఖాస్తులు, ఆయా పోస్టుకు 2 దరఖాస్తులు అందినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తుల పరిశీలన, విద్యార్హతలు మరియు ఇతర ధ్రువపత్రాల ధృవీకరణ అనంతరం 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక లిస్ట్ 13వ తేదీన , ఫైనల్ లిస్ట్ 15 వ తేదీన ఇవ్వబడునని ఆయన పేర్కొన్నారు.

## అగ్నికి ఆహుతైన ఆయిల్ పామ్ ను పరిశీలిస్తున్న ఏడిఏ రమేష్

**మల్లాపూర్ జూన్09 (జనంసాక్షి)**
కలెక్టర్ ఆదేశాల మేరకు ఎడిఎ కోరుట్ల దండ రమేష్ మల్లాపూర్ మండలం లోని దామరాజు పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన బద్దం రవీందర్ యొక్క ఆయిల్ పామ్ పంటను మరియు గడసంద రాజు నేమూరి రాములు వరి పంటను పరిశీలించడం జరిగింది. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి లావణ్య హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ విస్తరణ అధికారి వైష్ణవి ఉపసర్పంచ్ బద్దం హరీష్ తదితరులు ఉన్నారు.





## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**నూకలమర్రి, నమిలింగుండుపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ**

**వేములవాడ రూరల్, జూన్ -09 (జనంసాక్షి) :**
ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, నమిలిగుండుపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న నిర్వాహకులు, రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్ళ పురోగతిని అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు? ఎంత ధాన్యం మిల్లులకు, గోదాములకు తరలించారు అనే వివరాలపై ఆరా తీశారు. కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ, వర్షాల నేపథ్యంలో అందుబాటులో ఉన్న టార్పాలిన్ల వివరాలను ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు సమకూర్చాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. రైతులు పంట మార్పిడిపై దృష్టి సారించి లాభదాయక పంటలను సాగు చేయాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి

**రుద్రంగి జూన్ 9 (జనం సాక్షి)**



రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మండల కేంద్రంలోని సెంటర్ లైటింగ్ డివైడర్ ను బైక్ బలంగా ఢీకొనడంతో.. చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి చెందిన ఎల్ల శ్రీనివాస్ 45 అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. గత రెండు రోజుల క్రితమే గల్ఫ్ దేశం నుండి వచ్చినట్లు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### సిఐటియు కరీంనగర్ జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి


**జమ్మికుంట, జూన్ 9 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనాలను సవరిస్తూ తేదీ 30-05-2026న జీఓ ఎంఎస్ నెం.6ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని,మూడు జోన్లుగా,4 కేటగిరీలుగా కార్మికులను విభజించిందని, దాని ప్రకారం హుజురాబాద్, జమ్మికుంట ఏరియాలోని సీడ్ మిల్లులు,కాటన్ జిన్నింగ్ మిల్లులు,పాల డైరీలు,సా మిల్లులు,షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్,పెట్రోల్ బంకులు,హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్ లలో పనిచేసే కార్మికులకు ఈ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం జమ్మికుంట లోని స్థానిక సిఐటియు ఆఫీసులో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, రావుల ఓదెలు, పుల్లూరి రాములు, సాగర్ల కుమార్, బోళ్ళ రాజు, కోండ్ర క్రాంతి, మారేపల్లి కిరణ్, మదనయ్య లతో కలిసి మండల కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలం నుండి రాష్ట్ర రాజధానికి తరలి వెళ్తున్న మహిళా సంఘాలు

**మల్లాపూర్, జూన్09(జనం సాక్షి)**
మల్లాపూర్ మండలం మహిళా సంఘాల ప్రతినిధులను రాష్ట్ర రాజధానికి తరలిస్తున్న దాని భాగంగా మాట్లాడుతున్న జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి ఇవ్వాళ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మహారాణులు చేసే కార్యక్రమం భాగంగా వాటిని నిర్వహించే సభకు మల్లాపూర్ మండల స్థాయి మహిళా సంఘాల సోదరిమణులు వెళ్తున్నారు వాటికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య ఎల్లల జలపతి జెండా ఊపి ప్రారంభించారు. జలపతి రెడ్డి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు 553 బస్సులను వారికి అప్పచెప్పి వారిని యాజమాన్యానికి యజమానురాలను చేశారు ఇవాళ మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని దానికి సీఎం రేవంత్ రెడ్డి సహకరించినందుకు వారికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మరియు సీఎం రేవంత్ రెడ్డి కి, జిల్లా మంత్రి అయిన అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మరియు కోరుట్ల కాంగ్రెస్పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ జువ్వాడి నరసింహారావు కి వీరి అందరికీ మల్లాపూర్ మండల తరపున మరియు జగిత్యాల జిల్లా కిసాన్ కాంగ్రెస్ తరపున జిల్లా అధ్యక్షులుఎలాల జలపతి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు .

## షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మల్లాపూర్, జూన్09 (జనం సాక్షి) మల్లాపూర్ లోని ఎంపీడీఓ కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు రూ.89,10,324/- (ఎనభై తొమ్మిది లక్షల పదివేల మూడు వందల ఇరవై నాలుగు రూపాయల) విలువైన 89 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు.సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ అనేక వినూత్న పథకాలను అమలు చేశారని..పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అమలు చేసిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ గారనిను కొనియాడారు.తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో కేసీఆర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని, భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, శ్రీకాంత్ తాసిల్దార్ కార్యదర్శులు టిఆర్ఎస్ నాయకులు సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇందుర్తిలో ఆకట్టుకున్న చిరుతల రామాయణం నాటక ప్రదర్శన

○ రెండు రోజులపాటు ఆలరించిన కళాకారుల ప్రదర్శనలు.. ○ వెళ్లి విరిసిన పౌరాణిక నాటక వైభవం..

**చిగురుమామిడి జూన్ 09(జనంసాక్షి):**
మండలంలోని ఇందుర్తి గ్రామంలో శ్రీ రామాంజనేయ భజన మండలి వారి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన చిరుతల రామాయణం నాటక ప్రదర్శన రెండుపాటు భక్తులను,చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుని ఆలోచింపజేసింది.ఈ సందర్భంగా కళాకారులు తమ తమ పాత్రలకు జీవం పోయడంతో పౌరాణిక వైభవం ఉట్టి పడింది. గ్రామ సర్పంచ్ చింతపుల నరేందర్,మాజీజెడ్పిటిసి అందే స్వామిలు కొబ్బరికాయలు కొట్టి రామాయణం నాటక ప్రదర్శనను ప్రారంభించారు.గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ చిరుతల రామాయణంలోని పలు ఘట్టాలు కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించారు. కళాకారుల వేషాధారణలు, పలు పద్యాల ఆలాపన, పలు సంభాషణలు ప్రేక్షకులను కట్టిపడేసాయి.పాతతరం వారు తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకోగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో యువత ఎంత ఉత్సాహంగా ఈ ప్రదర్శనను తిలకించారు.మొదటి రోజే ఇందుర్తి గ్రామంతోపాటు పక్కగ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఆధునిక జీవనంలో పల్లెటూరి సంస్కృతిని, పురాణాలను గుర్తుచేస్తూ యువతకు మన సంప్రదాయాలను పరిచయం చేసేందుకు





గ్రామస్తుల సహకారంతో ఈ నాటకాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని సర్పంచ్ చింతపుల నరేందర్ తెలిపారు. ఈ నాటక ప్రదర్శనలో సీతారాముల వారి కళ్యాణం పాదుక పట్టాభిషేకం,సుందరకాండ,రావణవధ సన్నివేశాలు మరింత ఆకట్టుకుంది. 10న సీతారాముల పట్టాభిషేకం ఓడిబియ్యం మహోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్ల కొమురయ్య,వార్డు సభ్యులు అందే బాబు,అందే తిరుపతి,తోట లక్ష్మణ్,అందే స్వరూప సురేష్, కళాకారుల సంఘం రాష్ట్ర కోశాధికారి అందే స్వామి, బోధకులు తాళ్లపల్లి సంపత్, మండల అధ్యక్షుడు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు,పడాల సత్యనారాయణ, మండల కార్యదర్శి కలువాల చంద్ర రెడ్డి, గట్టు మొగిలి,గ్రామస్తులు అందే చిన్నస్వామి,భీమర లక్ష్మణ్,కాంతాల శ్రీనివాస్ రెడ్డి,మహమ్మద్ కుతుబుద్దిన్, అందే పోచయ్య, అందే బాలయ్య, కొంకటి లక్ష్మణ్, అందే హన్మయ, అందే సింగరయ్య, అందె వెంకయ్య,కుట్ల మొగిలి,కన్నం భూమయ్య,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బెల్టు షాపులను తొలగించాలని
### విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

**బోధన్, జూన్ 9 ( జనంసాక్షి ) :**





బోధన్ మండలం బెల్లాల్ గ్రామంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ ఆధ్వర్యంలో బోధన్ ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా ఉండడంతో యువత మద్యానికి బానిసై వారి కుటుంబంపై తీవ్ర భారం పడుతుందన్నారు. వేళా పాల లేకుండా యువకులు మద్యం మద్యలో ఉంటూ వారు ఏమి చేస్తున్నారో సోయి లేకుండా జీవిస్తున్నారన్నారు. అలాగే గ్రామంలో గంజాయి సైతం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని అందువల్ల ఎక్సైజ్ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ లాభం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని లేవనెత్తుతానని సుజాత సూర్యవంశీ హెచ్చరించారు.

## భిక్కనూరు ఎం.పీ.డీ.ఓ కార్యాలయంను అడిషనల్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ

**భిక్కనూరు జూన్ 09 (జనం సాక్షి):**



భిక్కనూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయాన్ని రాష్ట్ర డిప్యూటీ అడిషనల్ కమిషనర్ రవీందర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన,అక్కడ నిర్వహిస్తున్న ఆన్‌లైన్ విధానాన్ని,రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.మండలంలోని పలు గ్రామపంచాయతీలకు సంబంధించిన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా ఆయా గ్రామ పంచాయతీలకు అందుతున్న నిధులు,వాటిని ఏవిధంగా ఖర్చుచేస్తున్నారు, ప్రగతి పనుల పురోగతి ఎలా ఉందనే అంశాలపై ఆయన ఆరాతీశారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని,రికార్డులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా,ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని పలుసూచనలు,సలహాలు ఇచ్చారు. ఈఆకస్మిక తనిఖీలో డిప్యూటీ అడిషనల్ కమిషనర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి మురళి, భిక్కనూరు ఎం.పీ.డీ.ఓ రాజ్ కిరణ్ రెడ్డి,సిబ్బంది నరేందర్ రెడ్డి ఈఓపీఆర్‌డీ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించకుంటే చట్టరీత్యా చర్యలు
### ఎంఏఓ చంద్ర దీపక్

**మల్యాల జూన్ 9 (జనం సాక్షి)**
మండలంలోని విత్తన,ఫర్టిలైజర్ మరియు పురుగుమందుల డీలర్లకు మరియు వాలంటీర్లకు మంగళవారం ఎంఏఓ చంద్ర దీపక్ మండల వ్యవసాయ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.నకిలీ విత్తనాలను అమ్మిన మరియు అధిక ధరలకు అమ్మిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ప్రతి కొనుగోలు రసీదు ఇవ్వాలని,ప్రస్తుతం వానకాలంలో ప్రభుత్వం నిర్ణయించిన వరి సన్న రకాలు అయిన అందుబాటు లో ఉంచాలని తెలిపారు.గడ్డి మందులు అయిన గ్లిఫోసేట్ మరియు పరాక్వట్ లపై నిషేధం ఉన్నందున వాటిని అమ్మకూడదని, దుకాణానికి సంబంధించిన రిజిస్టర్ నమోదు సక్రమంగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఏఓ కే.చంద్ర దీపక్ మరియు మండల డీలర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఓట్లను తొలగించడమే బిజెపి ప్రణాళిక
### ఎస్ఐఆర్ లో బిఎల్ఎలది గురుతర బాధ్యత
### గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్

**బోధన్, జూన్ 9 ( జనంసాక్షి ) :**
కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో బిజెపి పాగా వేసేందుకు కాంగ్రెస్ ఓట్లను తొలగించడమే బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక పెట్టుకుందని గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం బోధన పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి సమావేశం హాలులో కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, 2002 సంవత్సరంలో ప్రామాణికంగా చేసుకొని ఓటు హక్కు నమోదు చేస్తున్నారని ఈ విషయాన్ని గ్రహించి బిఎల్ఏలు కాంగ్రెస్ మద్దతుదారులు అభిమానులు ఓటర్లను గుర్తించి వారి ఓటు హక్కు పోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. 2002 సంవత్సరం తర్వాత ప్రస్తుతం ఓటు హక్కు కలిగిన వారి తల్లిదండ్రుల ఓటరు నమోదు సంఖ్యను గుర్తించి మ్యాపింగ్ చేయడం ద్వారా ఓటు హక్కు కోల్పోకుండా ఉంటుందన్నారు. మరి ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓట్లను తొలగించేందుకు బిజెపి ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించుకుందని అందువల్ల బిజెపికి గట్టి సమాధానం ఇచ్చే విధంగా ఓట్లను తొలగించకుండా ఓటర్ల వివరాలు నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని అందులో భాగంగా ఓట్లు తొలగిపోకుండా కాంగ్రెస్ మద్దతు దారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడటంతోపాటు, జాబితాలో లోపాలు ఉంటే సరిదిద్దేలా సర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు చురుగ్గా పాల్గొనాలన్నారు. నెల రోజుల పాటు సాగే ఈ ప్రక్రియలో కొత్త ఓట్ల చేరికలు, పాత ఓట్ల తొలగింపులను బీఎల్ఏలు క్షుణ్ణంగా పరిశీలించాలని దిశానిర్దేశం చేయడం జరిగింది. అర్హులైన వారి ఓట్లు తొలగించకుండా ఓటర్లు, అధికారులతో సమన్వయం చేయాలని గీత కార్మిక కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నగేష్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, శశాంకతో పాటు టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంకు దాము, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్న రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అల్లే రమేష్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి తూము, కాంగ్రెస్ నాయకులు కలీం, కౌన్సిలర్లు, బిఎల్ఏలు పాల్గొన్నారు.




# బదిలీ పై వెళ్తున్న అధికారులకు ఆత్మీయ సన్మానం

**రామగిరి జనం సాక్షి :**
రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో నాణ్యత విభాగం డిజియం గా విధులు నిర్వహిస్తూ రామగుండం-2 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా బదిలీ పై వెళ్తున్న బి.వి.సత్య నారాయణ, పర్సనల్ విభాగం లో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తు రామగుండం-2 ఏరియాకు బదిలి పై వెళ్తున్న వి.సునీల్ ప్రసాద్ లను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ యం.రామ్మో హన్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు మంగళవారం జిఎం కార్యా లయంలో



ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయ మన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వి.దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫాంటింగ్, జి. శంకర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, ఉదయ్ భాస్కర్, బి.సుదర్శనం, సురేఖ, ఐలయ్య, రాజేశ్వరి, పాపయ్య, మేఘన తో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిన సమీకృత కూరగాయల మార్కెట్

**○నిలిచిపోయిన అభివృద్ధిపనులను వెంటనే ప్రారంభించి సమీకృత మార్కెటును ప్రారంభించాలని మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా**

**○ బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ ఆధ్వర్యంలో కమిషనర్ శ్రీనివాస్‌కు వినతి**

**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనంసాక్షి :**

మెట్పల్లి పట్టణంలో సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మాణం పూర్తిస్థాయిలో అభివృద్ధి జరిగాక నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ మెట్పల్లి పట్టణ శాఖ అధ్యక్షుడు ధోనీకెల నవీన్ ఆధ్వర్యంలో మెట్పల్లి మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి కార్యకర్తలుధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికె ల నవీన్ మాట్లాడుతూ సమీకృత మార్కెటు అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో రైతులు వ్యాపారస్తులు కూరగాయల అమ్మకాలు రహదారి వెంబటే ప్రజలు విక్రయిస్తున్నారని దానితో ట్రాఫిక్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాలకు ప్రజలు బలి అవుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు సమీకృతం మార్కెట్ ప్రారంభించి సంవత్సరాలు గడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోకపోవడం వెనకాల ఉన్న మతలబులు ఏమిటని ప్రశ్నించారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా సమీకృతం మార్కెట్ నడుస్తుందని ఆరోపించారు. రోడ్డు మీదనే విక్రయాలు జరుగుతున్నా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న అధికారులు కళ్ళు మూసుకున్నారా అని ప్రశ్నించారు. తక్షణమే సమీకృత మార్కెట్ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకొని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ ధర్మపురి సరూప వేణుగోపాల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్ బిజెపి కౌన్సిలర్ కోయల్కర్ స్రవంతి లింగేశ్వర్ బో డ్ల వసుధ నాగేష్ బిజెపి నాయకులు కలికోట శ్రీకాంత్ బత్తుల జగదీష్ పాస్ కంటి శ్రీనివాస్ మిట్టపల్లి కృష్ణమూర్తి కొయ్యల లక్ష్మణ్ సుంకే అశోక్ నూనె క్రాంతి మరి నరసయ్య బొడ్ల అనిల్ గుండవేని శేఖర్ సత్యనారాయణ హనుమాన్లు భాస్కర్ భోగ దత్తు జగన్ గుండు మోహన్ కాదాసు శ్రీనివాస్ ప్రభాకర్ దండిక నరసయ్య రఘుపతి సదానందం బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మృగశిర కార్తి వచ్చిన ఐకెపి సెంటర్లలోనే వరి ధాన్యం

**బిజెపి జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్**

**ఇల్లంతకుంట జూన్ 09(జనంసాక్షి)**

మంగళవారం రోజున బిజెపి జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ వంద లారీల వడ్ల కుప్పలు కొనుగోలు కేంద్రాలలో పడి ఉన్నాయని తెలిపారు . వర్షాలు ముంచుకొస్తున్నాయని మృగశిర కార్తీ వచ్చింది.కానీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని మండలంలోని అధికారులు కానీ, అధికార పార్టీ అంట కాగుతున్న ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని రైతుల కష్టాలు పట్టించుకునే నాథుడు లేక మండలంలోని రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. రైతులు వడ్లు కొనుగోలు కాక సెంటర్లలో ఉండడం వలన బలమైన రోహిణి కార్తిలో రైతులు నారు పోయలేకపోయారని . ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి వడ్ల సెంటర్లలో వడ్లు తూకము అయ్యేవిధంగా చూడాలని , యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుట్టి మోహన్, కమటం శ్రీనివాస్, గొర్రె శ్రీనివాస్, నాయిని మోహన్, ఎర్రం బాలరాజు, గుండ ఎల్లయ్య, వంగపెల్లి రాజశేఖర రెడ్డి, సుధగోని సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపిక

**సిరికొండ జూన్ 9(జనంసాక్షి):**



కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఈ నెల 11 నుండి 14 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ (ఓఃః) కప్ ఇండియా ?2026 పోటీలకు సత్యశోధక్ పాఠశాల (కార్డినల్స్) జట్టు ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. గత ఏప్రిల్ నెల 23 నుండి 26 వరకు ఆర్మూర్ క్రీడా మైదానం (మినీ స్టేడియం)లో నిర్వహించిన నిజామాబాద్ రీజినల్ ఉభయ రాష్ట్రాల మేజర్ లీగ్ బేస్‌బాల్ (ఓఃః) కప్ ఇండియా అండర్?11 ఛాంపియన్‌షిప్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి గ్రూప్ బి విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకొని జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన సత్యశోధక్ జట్టులో పాఠశాలకు చెందిన హర్షిత్, సతీష్, శివచరణ్, శ్రీరామ్, సాయి సృజన్, అభిరామ్, విశ్వక్ సేనా, విధ్వాన్, రిషివరుణ్ తేజ్, రిశ్విత్, పి. రిత్విక్, టి. రిత్విక్ లు సభ్యులుగా, పాఠశాల పి.ఈ.టి. ఉపాధ్యాయులు బాదావత్ సంతోష్, దండు అనిల్ లు కోచ్, మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు బెంగుళూరుకు వెళ్తున్న సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను మంగళవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి వేదిక వరకు చేరుకోవడం గొప్ప విజయమని, విద్యార్థులు తమ క్రీడా ప్రతిభ, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తితో అత్యుత్తమ ప్రదర్శన చేసి విజయం సాధించుటకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి. ఈ. టీ లు అనిల్, సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్ద వాల్గొట్ కే జి బి వి లో ఆకస్మిక తనిఖీ

**పాఠశాల నిర్వహణపై ఆరా తీసిన డీఈఓ అశోక్**



**సిరికొండ, జూన్ 9 (జనంసాక్షి):** సిరికొండ మండలంలోని పెద్ద వాల్గొట్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) అశోక్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, నిర్వహణ తీరు, రికార్డులను పరిశీలించి అధ్యాపకులతో మాట్లాడారు.పాఠశాలలో విద్యా కార్యక్రమాల అమలు, నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం ఉపాధ్యాయులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.ఈ సందర్శనలో మండల విద్యాధికారి (ఎంఈఓ) రాములు డీఈఓ అశోక్ వెంట పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది పాఠశాల కార్యకలాపాలపై అధికారులకు వివరాలు అందించారు. అధికారులు పలు సూచనలు చేస్తూ విద్యా నాణ్యత పెంపునకు చర్యలు చేపట్టాలని సూచించారు.

## విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి

**○ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి ○ గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలి ○ పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి ○ మండల విద్యాధికారికి ఏబీవీపీ వినతి**




**హుజూరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) :** ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి కోరుతూ మంగళవారం మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్‌కు ఏబీవీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కో కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ... హుజూరాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, ప్రహరీ గోడలు, డిజిటల్ విద్యా సదుపాయాలు వంటి ప్రాథమిక మౌలిక వసతులు అనేక చోట్ల సరిపడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజుల వివరాలను పారదర్శకంగా వెల్లడించకుండా ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అలాగే, కొన్ని పాఠశాలలు విద్యార్థులు తప్పనిసరిగా తమ వద్ద నుంచే లేదా నిర్దిష్ట దుకాణాల నుంచే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తూ అక్రమంగా పాఠ్యపుస్తకాల విక్రయాలు నిర్వహిస్తున్నాయి. ఈ చర్యలు తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, విద్యాశాఖ నిబంధనలను పాటించకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి, వాటిపై సమగ్ర విచారణ జరిపి అవసరమైతే వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అరుణ్, ప్రవీణ్, నిశాల్, సత్యసాగర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**మెట్టుపల్లి జగిత్యాల జిల్లా జనంసాక్షి :**

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మల్లాపూర్ లోని ఎంపీడీఓ కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు రూ.89,10,324/- (ఎనభై తొమ్మిది లక్షల పదివేల మూడు వందల ఇరవై నాలుగు రూపాయల) విలువైన 89 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించిందని, ఆడబిడ్డల పెళ్లిళ్ల విషయంలో కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ అనేక వినూత్న పథకాలను అమలు చేశారని.. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ అమలు చేసిన పథకాలు తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ ని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో కేసీఆర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని, భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో వారితోపాటు సంబంధిత అధికారులు నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల కార్యవర్గ సమావేశం విజయవంతం



**సిరికొండ, జూన్ 9 (జనం సాక్షి):** సిరికొండ మండల కేంద్రంలోని దాస్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిరికొండ మండల శాఖ కార్యవర్గ సమావేశం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దినేష్ కులాచారి పటేల్ పార్టీ శ్రేణులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే ూఎఖీ అంశంపై నాయకులు, కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పించి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు చేరువ కావాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్, మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్, బాబురావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి, గంగారెడ్డి, మధు, ప్రభాకర్, శ్రీనివాస్, తుంపల్లి సర్పంచ్ రాజేందర్‌తో పాటు గంగారం, ధర్మపురి, గోవింద్, లింబాద్రి, సతీష్, భాస్కర్, కళ్యాణ్, రవి, రూపేష్, బిట్టు, బన్నీ, రాజు, దాస్, సుమన్, మోహన్, అజయ్, మారుతి, సాయికుమార్, శ్రీనివాస్, రఘు, సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యూరియా యాప్ ను రద్దు చేయాలంటూ రైతుల రాస్తారోకో..

**ఆర్మూర్,జూన్ 9(జనంసాక్షి):** ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో మొక్కజొన్న రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు. యూరియా యాప్ ను రద్దు చేయాలంటూ నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. యూరియాను వెంటనే సరఫరా చేయాలంటూ డిమాండ్ చేశారు. సొసైటీ పరిధిలోని రైతులకే పట్టా పాస్ బుక్ ల ద్వారా యూరియాను సరఫరా చేయాలన్నారు. ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్, సంఘటన స్థలానికి చేరుకుని రైతులను సముదాయించడంతో రైతులు ఆందోళన విరమించారు. సుమారు అరగంట పాటు చేపట్టిన రాస్తారోకోలు ఆర్మూర్ నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో అంకాపూర్ సర్పంచ్ దేవేందర్,రైతు నాయకుడు మంథని నవీన్,రైతులు ఉన్నారు.




## బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**సిరికొండ, జూన్ 9 (జనంసాక్షి):** సిరికొండ మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అజ్జు, కుమ్మరి బాలయ్య, చెంచుల భూమయ్య, కొండూరు సంతోష్, కొండూరు గంగమల్లు, బాద మల్లయ్య, దేశెట్టి గణేష్, మల్లెల రాజారాం తదితరులు ఉన్నారు. వీరంతా టీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు



**సిరికొండ, జూన్ 9 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలు కప్పి వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతు భరోసా, రుణమాఫీ తదితర వాగ్దానాలు పూర్తిస్థాయిలో నెరవేర్చకపోవడంతో పాటు పాలన కూడా కుంటుపడిందని విమర్శించారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు సకాలంలో ఎరువులు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ పరిస్థితుల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో అజ్జు, కుమ్మరి బాలయ్య, చెంచుల భూమయ్య, కొండూరు సంతోష్, కొండూరు గంగమల్లు, బాద మల్లయ్య, దేశెట్టి గణేష్, మల్లెల రాజారాం తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో భూషణ్ రెడ్డి, కేశిరెడ్డి శ్రీనివాస్, తిరుపతి తదితర యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలీసుల పహారాలో యూరియా పంపిణీ

## రైతుల రద్దీతో తోపులాట

**సిరికొండ, జూన్ 9 (జనంసాక్షి):** సిరికొండ మండలం తుంపల్లి సొసైటీలో యూరియా పంపిణీ సందర్భంగా రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నిన్న బుక్ చేసుకున్న రైతులు, ఈ రోజు బుక్ చేసుకున్న రైతులు ఒకేసారి సొసైటీ వద్దకు చేరుకోవడంతో తోపులాట చోటుచేసుకుని కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. బుక్ చేసుకున్న రైతులను వరుసలో నిలబెట్టి, వారి వివరాలను నిర్ధారించి యూరియా పంపిణీ సజావుగా జరిగేలా పోలీసులు ఎంతో కృషి చేశారు. అనంతరం రైతులకు అవసరమైన యూరియా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధికారులు మాట్లాడుతూ నిన్న, ఈ రోజు బుక్ చేసుకున్న రైతులు ఒకేసారి గుమికూడడం వల్లే తోపులాట జరిగిందని, పోలీసుల సహకారంతో యూరియా పంపిణీని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. అయితే పలువురు రైతులు మాట్లాడుతూ యూరియా పంపిణీని యాప్ ద్వారా కాకుండా గతంలో మాదిరిగా సొసైటీని ఒక యూనిట్‌గా పరిగణించి నేరుగా పంపిణీ చేస్తే రైతులకు ఇబ్బందులు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత విధానం వల్ల రైతులు పలుమార్లు సొసైటీల చుట్టూ తిరగాల్సి వస్తోందని, సమయం మరియు ఖర్చు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని పంపిణీ విధానంలో మార్పులు తీసుకురావాలని కోరారు.

### యాసంగి సీజన్ ముగిసిన అందని రైతు భరోసా

# రైతు భరోసాపై నీలి నీడలు

- రెండు ఎకరాలకే వేసి చేతులు దులుపుకున్న ప్రభుత్వం
- రైతుల ఖాతాల్లో నిధుల జమపై కొనసాగుతున్న అనిశ్చితి
- ప్రభుత్వ ప్రకటనలు తప్ప క్షేత్రస్థాయిలో కనిపించని అమలు
- పెట్టుబడుల కోసం అప్పుల బాట పట్టిన అన్నదాతలు




**సదాశివనగర్, జూన్9 (జనంసాక్షి)** చెప్పేటివి ధర్మశాస్త్రాలు.. సోచ్చేటివి ఏమో గుడిసెలు అన్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు. మాది సంక్షేమ రైతు ప్రభుత్వమని ఊదరగొట్టి ఉసురు మనిపించింది. యాసంగి సీజన్లో రెండు ఎకరాల వరకే రైతు భరోసా వేసి చేతులు దులుపుకుంది.

యాసంగి పంట సాగు కోసం భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులకు రైతు భరోసా నిధులు ఇప్పటికీ అందకపోవడంతో తీవ్ర నిరాశ వ్యక్తమవుతోంది. ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యమని ప్రకటిస్తున్నప్పటికీ, యాసంగి సీజన్ ముగిసిన రైతుల ఖాతాల్లో పూర్తి స్థాయిలో నిధులు జమ కాకపోవడం విమర్శలకు తావిస్తోంది.

వ్యవసాయ పనుల కోసం రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయడంతో పాటు కూలీల ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వచ్చిందని రైతులు వాపోతున్నారు. రైతు భరోసా సకాలంలో అందకపోవడంతో ప్రైవేట్ అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు రైతు భరోసా నిధుల విడుదలపై ప్రకటనలు చేసినప్పటికీ, చాలా మంది అర్హులైన రైతులకు ఇప్పటికీ డబ్బులు అందలేదని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు రైతు భరోసా కూడా అందకపోవడం మరింత భారంగా మారిందని పేర్కొంటున్నారు.

**అప్పుల ఊబిలో అన్నదాతలు**

యాసంగి పంట సాగు కోసం చేసిన ఖర్చులను తీర్చేందుకు రైతులు అధిక వడ్డీకి అప్పులు తీసుకోవాల్సి వస్తోందని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు భరోసా నిధులు ఎప్పుడు విడుదల చేస్తారు, అర్హులైన రైతులందరికీ ఎప్పుడు అందజేస్తారు అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో రైతుల్లో అసంతృప్తి మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. రైతు భరోసా కోసం ఎదురుచూపులే మిగిలాయని ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

### బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ప్రతి ఒక్కరు

# శక్తివంచనలేకుండా కృషి చేయాలి

**సిరిసిల్ల నియోజకవర్గ సభ్యత్వ నమోదు మెంబర్షిప్ ఇంచార్జీ తుల ఉమ**



**ఎల్లారెడ్డిపేట, జూన్ 09, (జనంసాక్షి) :**
బిఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు ప్రతి ఒక్కరు శక్తివంచనలేకుండా కృషి చేయాలని, సిరిసిల్ల నియోజకవర్గ సభ్యత్వ నమోదు మెంబర్షిప్ ఇంచార్జ్జీ తుల ఉమ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని ఓ పంక్షన్ హాల్లో మంగళవారం ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల నియోజవకవర్గ సభ్యత్వ నమోదు మెంబర్షిప్ ఇంచార్జ్జీ తుల ఉమ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాజీ జడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణ్రావు కార్యాలయంలో ఉమకు తేనేటి విందు ఇచ్చి మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్ రావు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు కుంబాల మల్లారెడ్డి, పిల్లి రేణుక కిషన్, గుల్లపెల్లి నర్సింహరెడ్డి, ఎల్లారెడ్డిపేట, సర్పంచ్ ఎలాగందుల నర్సింహులు, మీసం రాజం, మండల ఉపసర్పంచ్ పోరం అధ్యక్షులు మందాటి రాముయాదవ్, ఉపసర్పంచ్ బంధారపు బాల్రెడ్డి, కొర్రి అనిల్ కుమార్, గన్నమనేని సుధాకర్ రావు, రాజు నాయక్, కనకట్ల తిరుపతి, జుబేర్తో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ చేసిన సర్పంచ్

**ఎలిగేడు,జూన్ 09(జనంసాక్షి) :**
ఎలిగేడు మండల కేంద్రంలోని ఎలిగేడు 1 అంగన్వాడి సెంటర్ లో మంగళవారం గర్భిణీ స్త్రీలకు ,బాలింతలకు ,చిన్నారులకు ఎలిగేడు సర్పంచ్ కప్పల ప్రవీణ్ చేతుల మీదుగా పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం చిన్న పిల్లల బరువులు చూచి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని అందజేస్తున్న అంగన్వాడీ కేంద్రాలను గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి,గర్భిణీ స్త్రీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

### తుర్కల మద్దికుంట జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు సంబంధించిన ప్రభుత్వ భూమికి అధికారులు హద్దులు వేయండి

**- కబ్జా చేసుకునే ప్రయత్నంలో పలువురు**

**పెద్దపల్లి,జూన్ 09(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం తురుకల మద్దికుంట లోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేయాలని ఉద్దేశంతో చెట్లపై వరిగడ్డి వేసి నిప్పు అంటించారు. పర్యావరణను కాపాడాల్సింది పోయి చెట్ల మొక్కలను కాల్చి సారవంతమైన భూమిని పాడు చేయుటకు ప్రయత్నించే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పాఠశాల చుట్టూ ప్రభుత్వ భూమికి హద్దులు వేసి కాపాడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.






### మద్యం ప్రియులకు ఇద్దరికీ ట్రాఫిక్ విధులు నిర్వహించమని

## శిక్ష విధించిన పెద్దపల్లి జడ్జి ఎన్ మంజుల

**○ మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయి**

**○ ట్రాఫిక్ సిఐ బి శ్రీనివాస్**

**పెద్దపల్లి,జూన్ 09(జనంసాక్షి) :**
మద్యం తాగిన మత్తులో వాహనాన్ని రోడ్డుపై అతివేగంగా నడుపుకుంటూ పోయే మందుబాబులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కితే శిక్ష పడటం ఖాయమే. మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్లపై తిరిగి ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠినశిక్షలను విధిస్తున్నారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరిని సోమవారం స్థానిక కోర్టులో హాజరుపర్చగా. విచారణ జరిపిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్ మంజుల .గొట్టే పవన్ కుమార్,గోసుకుల అశోక్ కు 2 రోజులు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపే వారి పై కటిన చర్యలు తప్పవని తెలిపారు.

## తొలకరి పులకరింపు

**- మృగశిర కార్తె ప్రారంభం**

**- ఆనందంతో విత్తనాలు నాటుతున్న రైతులు**



**వేములవాడ(జనంసాక్షి):**
ఎండలతో ఇబ్బందులు పడ్డ రైతులకు తొలకరి వర్షంతో ఉపశమనం లభించింది. ఎన్నో రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు తొలకరి జల్లులు ఆనందాన్ని పంచాయి. మృగశిర కార్తె ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలతో పొలాల్లో తగినంత తేమ ఏర్పడటంతో విత్తనాల విత్తన కార్యక్రమా లను ప్రారంభించారు. ప్రత్యేకంగా వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ వంటి పంటల సాగుకు రైతులు సిద్ధమయ్యారు. ట్రాక్టర్లతో దుక్కి దున్నించి, విత్తనాలు నాటే పనులను వేగవంతం చేస్తున్నారు. మృగశిర కార్తె రోజున విత్తనాలు నాటడం శుభప్రదంగా భావించే రైతులు ఉత్సాహంగా పొలాల బాట పట్టి పత్తి విత్తనాలు నాటుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వినియోగించాలని సూచిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురిస్తే ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ఫర్టిలైజర్స్ యజమానులు విధిగా స్టాక్ బోర్డులను ప్రదర్శించాలి

### మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి



**సుల్తానాబాద్,జూన్ 09(జనంసాక్షి) :**
మండలంలోని,కాట్నపల్లి రైతు వేదికలో మంగళవారం మండల వ్యవసాయ అధికారిని, పైడితల్లి ఆధ్వర్యంలో మండలంలోని ఫెర్టిలైజర్ డీలర్స్, సొసైటీ సీఈవో లతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఫర్టిలైజర్స్,డీలర్ల కి మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి మాట్లాడుతూ ప్రతి డీలర్ విత్తనాలు, ఎరువులు,పురుగు మందుల లైసెన్సు కాపీలను, స్టాక్ బోర్డు ను విధిగా షాప్ వద్ద ప్రదర్శించాలి. విత్తనాలు అమ్మినపుడు తప్పనిసరిగా రైతుకు బిల్లు మంజూరు యివ్వాలి వానాకాలం సాగుకు సరిపడ నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండాలని సూచించారు. గత సంవత్సరం లాగానే ఈ సీజన్ కూడా ఫెర్టిలైజర్ బుకింగ్ అప్ లో యూరియా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే ఈ పి ఓ ఎస్,లో ఎంటర్ చేసి యూరియా అమ్మకాలు చేయాలి. అమ్మిన తర్వాత స్టాక్ రిజిస్టర్లో ఎంట్రీ చేసి రసీదు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ, ఓ,పద్మ,ఫెర్టిలైజర్ డీలర్స్,సహకార సంఘాల సీ,ఈ,వో,లు, బూరుగు సంతోష్,వల్ల కొండ రమేష్,సతీష్,దేవేందర్,నబీయోద్దీన్,పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు



**ఎలిగేడు,జూన్ 09(జనంసాక్షి) :**
మండలం లోని ఎలిగేడు గ్రామానికి చెందిన రాకేష్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. అతనికి లివర్ సర్జరీ చేయవలసి ఉండడం వలన పెద్ద మొత్తంలో రూపాయలు అవసరం కావడంతో రాకేష్ కుటుంబం దిక్కు తోచని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి పరిస్థితులను చూసిన రాకేష్ మిత్రులు,కుటుంబ సభ్యులు ఎవరైన దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేయాలని కోరడం తో గ్రామం మండల స్థాయిలో చాలా మంది స్పందించి ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయ అందించారు. గ్రామాల పాలకులు ,ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, మిత్రులు,దూర ప్రాంతాలలో ఉన్న మిత్రులు,కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. కొందరు గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాకేష్ కుటుంబ పరిస్థితులు చూసి ఇలా స్పందించి ఆర్థిక సహాయం చేయడం చాలా పెద్ద గొప్ప విషయం అని తెలిపారు. ఎవరికైనా ఏలాంటి ఆపదలు వచ్చినా సహాయ సహకారాలు అందించాలి అంటూ ఆశా భావం తెలియ జేశారు. రాకేష్ కుటుంబం ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.